ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 18.06.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి ఈరోజు పారిస్ లోని వివాటెక్ 2026 సదస్సులో పాల్గొంటారు.

2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి ఐదు రోజుల పాటు మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలో పర్యటిస్తారు.

3. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు హోర్ముజ్ జలసంధిని తెరిచి ఉంచడం, సురక్షిత నౌకాయానం చాలా కీలకమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగిన సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.

4. లక్నోలో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్‌లో భారత్ 170 పరుగుల తేడాతో ఆఫ్ఘనిస్తాన్‌పై విజయం సాధించింది.

**PM - PARIS VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా నిన్న రాత్రి పారిస్ చేరుకున్నారు. పారిస్ చేరుకున్న మోదీకి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌తో కలిసి నరేంద్రమోదీ 'వివాటెక్ 2026' సదస్సుకు హాజరవుతారు. ఈ సదస్సు ఐరోపాలోనే అతిపెద్ద టెక్నాలజీ, స్టార్టప్ ఈవెంట్. ఈ వేదికపై భారత్ లో వేగంగా వృద్ధి చెందుతున్న ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థ , సాంకేతిక పురోగతిని మోదీ ప్రముఖంగా

ప్రస్తావించనున్నారు. అలాగే , ప్రవాస భారతీయుల కోసం ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో నరేంద్ర మోదీ ప్రసంగిస్తారు.

NSD

**PREZ- MP AND ODISHA VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి ఐదు రోజుల పాటు మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలలో పర్యటిస్తారు. మధ్యప్రదేశ్‌లోని బేతుల్‌లో గిరిజన సమాజ సాధికారత కార్యక్రమానికి రాష్ట్రపతి ఈరోజు హాజరవుతారు. రేపు ఓంకారేశ్వర్‌లో జరిగే అంతర్జాతీయ సికెల్ సెల్ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం ఒడిశాలోని రైరంగ్‌పూర్‌లో ఎయిమ్స్ భువనేశ్వర్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారు. అలాగే కుసుమి బ్లాక్‌లోని గనుల ప్రభావిత గ్రామాల కోసం ఉద్దేశించిన భారీ గ్రామీణ పైపుల నీటి సరఫరా ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తారు. శనివారం పహాడ్‌పూర్‌లోని స్కూల్ , స్కిల్ సెంటర్‌తో పాటు పలు సౌకర్యాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి రాష్ట్రపతి సందర్శిస్తారు. లబ్ధిదారులు, పిల్లలతో సంభాషిస్తారు. అనంతరం రైరంగ్‌పూర్‌లో జరిగే బహిరంగ కార్యక్రమానికి హాజరవుతారు. ఈ నెల 21న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. అదే రోజు రాణి దుర్గావతి విశ్వవిద్యాలయం 36వ కాన్వొకేషన్ వేడుకకు అధ్యక్షత వహిస్తారు.

NSD

**PM MODI-TRUMP**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జీ 7 సదస్సు సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , జర్మనీ ఛాన్సలర్ ఫ్రీడ్రిచ్ మెర్జ్‌లతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు హార్ముజ్ జలసంధిని తెరిచి ఉంచడం , సురక్షిత నౌకాయానం చాలా కీలకమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగిన సమావేశంలో నరేంద్రమోదీ చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న లక్షలాది భారతీయ నావికుల భద్రతే తమకు అత్యంత ప్రాముఖ్యమని పేర్కొన్నారు. పశ్చిమాసియాలో శాంతి ప్రయత్నాలకు ట్రంప్‌ను అభినందిస్తూ, భారత్-అమెరికా వాణిజ్య చర్చల పురోగతిపై మోదీ సంతోషం వ్యక్తం చేశారు.

NSD

## PM - INDIA UK- CETA

భారత-యూకే దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం , పెట్టుబడులను గణనీయంగా పెంచుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. ఈ ఒప్పందం ఈ ఏడాది జూలై 15 నుంచి అమలులోకి రానుంది. ఈ ఒప్పందం భారతీయ రైతులు , కార్మికులు, MSMEలు, స్టార్టప్‌లు, ఆవిష్కర్తలకు అనేక అవకాశాలను కల్పిస్తుందని , అలాగే వికసిత్ భారత్ 2047 సాకారానికి గణనీయమైన సహకారాన్ని అందిస్తుందని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు.

NSD

## PM MODI- ZELENSKYY

ఫ్రాన్స్ లోని ఎవియాన్‌లో జరిగిన జి- 7 సదస్సు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీతో నిన్న సమావేశమయ్యారు. ఇటీవలి కాలంలో భారత్, ఉక్రెయిన్ దేశాలు విస్తృతంగా చర్చలు జరుపుతున్నాయని ప్రధానమంత్రి సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. అలాగే యుద్ధానికి పూర్వం ఉన్న వాణిజ్య సంబంధాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని ఇరువురు నేతలు అంగీకరించారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ఈ చర్చలు దోహదపడతాయని , భారత్ ఎల్లప్పుడూ శాంతి పక్షానే ఉంటుందని ప్రధానమంత్రి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

NSD

## PM-AI- G7 SUMMIT

సమాజానికి మేలు చేసేలా, మానవ కేంద్రిత విధానంలో కృత్రిమ మేధస్సు అభివృద్ధి చెందాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. జీ 7 సదస్సులో మాట్లాడుతూ... AI కేవలం యంత్రాల శక్తిని చాటడానికే కాకుండా , సామాన్య ప్రజలను సాధికారత వైపు నడిపించేలా ఉండాలని స్పష్టం చేశారు. అయితే, ఈ సాంకేతికతను సమర్థవంతమైన పాలన, నైతిక విలువల ఆధారంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. డిజిటల్ యుగంలో పిల్లల రక్షణ గురించి ఆందోళన

వ్యక్తం చేశారు. AI వల్ల సృజనాత్మకత పెరిగినప్పటికీ.. సరైన రక్షణ చర్యలు లేకుంటే పిల్లలు డీప్‌ఫేక్స్, తప్పుడు సమాచారం, దోపిడీకి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. సైబర్ స్పేస్ అనేది ప్రపంచ ప్రజా సంక్షేమానికి ఉపయోగపడాలని, సాంకేతికత అందరికీ అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సాంకేతిక ప్రయోజనాలు కేవలం ధనిక దేశాలకే పరిమితం కాకుండా , అభివృద్ధి చెందుతున్న దేశాలకు చేరాలని , తద్వారా సమ్మిళిత వృద్ధికి సాధనంగా మారుతుందని మోదీ పేర్కొన్నారు.

NSD

## G7 ADOPTIONS

జీ7 సదస్సులో నాయకులు మూడు కీలక ప్రకటనలను ఆమోదించారు. ప్రపంచ స్థిరత్వం, భద్రతా సహకారం, అంతర్జాతీయ వ్యవస్థీకృత నేరాలను ఎదుర్కొనే ప్రయత్నాలపై దృష్టి సారిస్తూ జీ7 దేశాల నేతలు ఆమోదించారు. హార్ముజ్ జలసంధి ద్వారా సురక్షితమైన నౌకాయానాన్ని పునరుద్ధరించడం, పెరుగుతున్న ప్రపంచ ఆర్థిక అసమతుల్యతలను పరిష్కరించడం వంటి వాటి ప్రాముఖ్యతను తెలిపారు. అలాగే మైనర్ల కోసం సురక్షితమైన డిజిటల్ స్పేస్‌ను సృష్టించడంపై దృష్టి సారించిన ప్రకటనను నాయకులు ఆమోదించారు. ఈ పిలుపునకు మద్దతు ఇవ్వడంలో బ్రెజిల్, ఈజిప్ట్, కెన్యా, దక్షిణ కొరియాలతో భారత్ చేరింది. బాలల లైంగిక దుర్వినియోగం, ఆన్‌లైన్ గ్రూమింగ్ , దోపిడీ పట్ల జీ 7 zero tolerance పునరుద్ఘాటించింది. కీలకమైన ఖనిజాలపై చేసిన ప్రత్యేక ప్రకటనలో, ఇంధన పరివర్తన, డిజిటల్ పరిశ్రమల కోసం లిథియం, నికెల్ వంటి ఖనిజాల ప్రాముఖ్యతను జీ7 నాయకులు చెప్పారు.

NSD

### VAISHNAW-PUNE VISIT

భారత్ ఒక ప్రధాన ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా ఎదిగిందని , ప్రస్తుతం ప్రపంచంలోనే ఆరవ అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ ఎగుమతిదారుగా నిలిచిందని కేంద్ర ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్

తెలిపారు. పూణేలోని రంజన్‌గావ్ MIDCలో అమెరికాకు చెందిన 'జాబిల్' సంస్థ కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ... ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచ స్థాయి ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా మారిందని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మార్కెట్లకు ఉత్పత్తులను ఎగుమతి చేస్తోందని తెలిపారు.

బైట్ ... అశ్విని వైష్ణవ్

NSD

**NADDA - 12 YEARS**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో, గత 12 ఏళ్లుగా జాతీయ భద్రత, స్వయం సమృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. సైనిక సంసిద్ధతను పెంపొందించడం, స్వదేశీ తయారీపై దృష్టి పెట్టడం ద్వారా దేశ రక్షణ రంగంలో అద్భుత మార్పులు వచ్చాయని సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. రక్షణ బడ్జెట్ దాదాపు మూడు రెట్లు పెరిగి 8 లక్షల కోట్లకు చేరిందని , మందుగుండు సామగ్రి ఉత్పత్తిలో స్వయంసమృద్ధి 32 శాతం నుండి దాదాపు 90 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. రక్షణ ఉత్పత్తి 1.5 లక్షల కోట్ల రూపాయలు దాటిందని , ఇది దేశీయ రక్షణ పరిశ్రమ పెరుగుతున్న బలాన్ని ప్రతిబింబిస్తోందని మంత్రి తెలిపారు. సరిహద్దు ప్రాంతాలలో అనుసంధానాన్ని మెరుగుపరిచేందుకు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ 6 వేల 800 కిలో మీటర్ల కంటే ఎక్కువ మేర రహదారులను నిర్మించిందని చెప్పారు.

NSD

**EVE IMD WEATHER**

పశ్చిమ బెంగాల్‌లోని పలు ప్రాంతాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే బీహార్ , కేరళ, మాహె,

తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాబోయే 4 నుండి 5 రోజుల్లో నైరుతి రుతుపవనాలు తెలంగాణ , ఒడిశా, జార్ఖండ్, బీహార్‌లోని మరికొన్ని ప్రాంతాలకు, ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాలకు మరింత విస్తరించడానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఐఎండీ తెలిపింది.

ఈరోజు జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అండమాన్ నికోబార్ దీవులలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో మధ్య భారతదేశంలో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా రెండు నుండి మూడు డిగ్రీల సెల్సియస్ పెరిగే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

NSD

**WOMEN'S T20 WORLD CUP**

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌లో గ్రూప్-ఎ మ్యాచ్‌లో భారత జట్టు 95 పరుగుల తేడాతో నెదర్లాండ్స్ జట్టుపై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 209 పరుగులు చేసింది.. నెదర్లాండ్స్ 114 పరుగులకే ఆలౌటైంది.

NSD

**CRICKET-INDIA-AFGHANISTAN**

లక్నోలో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్‌లో భారత్ 170 పరుగుల తేడాతో ఆఫ్ఘనిస్తాన్‌పై విజయం సాధిం చింది, టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్తాన్ ముందుగా ఫీల్డింగ్ ఎంచుకోగా, తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 49.5 ఓవర్లలో 402 పరుగుల చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్ఘనిస్తాన్ 44.3 ఓవర్లలో 232 పరుగులు చేసింది. ఈ సిరీస్‌లో చివరి

మ్యాచ్ శనివారం చెన్నైలో జరగనుంది. అంతకుముందు ధర్మశాలలో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ ఏడు వికెట్ల తేడాతో గెలిచింది.

NSD

**SHUKLA** **MP-II**
**18.06.2026**

**PM - PARIS VISIT**

Prime Minister Narendra Modi arrived in Paris last night for the final leg of his visit to France. Upon his arrival in the French capital, Mr Modi received a warm welcome from members of the Indian community gathered at his hotel. Enthusiastic supporters greeted the Prime Minister with cheers and expressions of support as he began his engagements in Paris.

In Paris, PM Modi will attend the VivaTech 2026, alongside French President Emmanuel Macron. The VivaTech Summit is Europe's largest technology and startup event, where Mr modi is expected to highlight India's growing innovation ecosystem and technological advancements. India will have the largest national pavilion at this edition of VivaTech Summit, a fitting symbol of the enormous potential for partnership between the Indian and European innovation ecosystem.

The Prime Minister is also scheduled to address members of the Indian community during a special diaspora event.

Mr Modi reached Paris after a series of productive meetings at the G7 Summit, where he put forward India's views on key areas of governance and policy-making. In a social media post, Prime Minister said he also had the opportunity to put forward the need to work closely with the Global South as far as global prosperity is concerned.

At an outreach session of the G7 yesterday, Mr Modi proposed a framework to boost connectivity and trade by combining the strengths of the G7 nations, India and the Global South. He also flagged concerns over long-lasting consequences of the West Asia crisis on developing countries.

On the sidelines of the G7 Summit, Mr Modi met world leaders including US President Donald Trump, UK Prime Minister Keir Starmer, Ukraine President Volodymyr Zelenskyy, top EU leader Ursula von der Leyen, German Chancellor Friedrich Merz, UAE President Sheikh Mohamed bin Zayed Al

Nahyan, Canada Prime Minister Mark Carney, among other leaders. In his meeting with Mr Trump, Mr Modi raised the issue of seafarers' safety, urging that their protection be given the highest priority during the implementation of Washington's peace deal with Iran.

The Paris leg of PM Modi's visit is expected to further strengthen India-France relations, particularly in technology, innovation and people-to-people ties. France has been a longstanding strategic partner of India, with cooperation spanning defence, space, nuclear energy and cultural exchanges.

**Mahesh Chopde/PARIS/WHATSAPP/0422**

**BAIG::MS NP-II 17.06.2026**

**PM MODI-TRUMP**

Prime Minister Narendra Modi held a bilateral meeting with US President Donald Trump on the sidelines of the G7 Summit in Evian, France. The two leaders reviewed the progress made under the India-US COMPACT initiative, including cooperation in defence, trade, energy, and people-to-people ties. Both sides reaffirmed their commitment to strengthening the India-US Comprehensive Global Strategic Partnership and promoting peace, stability, and prosperity in the Indo-Pacific and beyond.

The Prime Minister reiterated his appreciation for President Trump's efforts in ensuring the restoration of peace and stability in West Asia. Mr. Modi also reiterated the importance of ensuring the safety and security of civilians, including seafarers.

**<><><>Ankit Kumar/Evian/WHATSAPP/0010**

**SHUKLA MP-II**

**18.06.2026**

**PM-AI- G7 SUMMIT**

Prime Minister Narendra Modi has called for a safe, inclusive, and human-centric approach to Artificial Intelligence, stressing that the true measure of AI lies not in the power of machines but in how effectively it empowers ordinary people.

Addressing the session on "Ensuring a Safe, Rapid, and Efficient Rollout of AI" during the G7 Summit in Evian, Mr Modi said, Artificial Intelligence has the potential to transform every aspect of human life. However, he underlined that the technology must be guided by values, responsible design, and effective governance.

Highlighting the need to protect children in the digital age, the Prime Minister cautioned that while AI can enhance learning and creativity, it can also expose young users to misinformation, deepfakes, and exploitation if proper safeguards are not put in place. He said, the digital space should become a platform for learning and innovation for children rather than a tool for manipulation.

Mr Modi reiterated India's belief that cyberspace should serve the global public good and stressed that access to AI technologies must be broad, inclusive, and democratic. He said that all democratic nations should have access to advanced AI models to safeguard critical information infrastructure and effectively counter emerging cyber threats.

The Prime Minister also proposed several measures for responsible AI deployment. These include promoting safe-by-design AI systems, developing common standards and testing frameworks, creating regulatory sandboxes that balance innovation with governance, and strengthening global cooperation to combat deepfakes, misinformation, and cyber fraud.

Emphasising the interests of developing nations, Mr Modi said that the benefits of AI must reach countries of the Global South so that technology becomes a force for inclusion and shared progress rather than a source of division.

**CB/ANKIT/EVIAN/MAIL/0429**

**BAIG:MS NP-II 17.06.2026**

**PM MODI- ZELENSKYY**

Prime Minister Narendra Modi today met Ukrainian President Volodymyr Zelenskyy in Evian, France on the sidelines of the G7 summit.

In a social media post, the Prime Minister said, India and Ukraine have been engaging extensively in recent times. Both leaders reviewed different aspects of cooperation and agreed that trade ties need to be restored to pre-war levels. The Prime Minister also reiterated that India will always be on the side of peace, placing the values of humanity over everything else.

**<><>ANKIT/EVIAN/MAIL/2247 HRS**

**SHUKLA MP-II**

**18.06.2026**

**G7 ADOPTIONS**

The G7 leaders adopted three key declarations aimed at promoting balanced, durable and resilient growth, securing critical mineral supply chains and creating a safer digital space for minors, with several partner countries

extending support to the initiatives. During the G7 Summit in Evian, France, the leaders issued a statement on balanced and resilient growth, stressing the need for stable energy markets, secure supply chains and reforms in global economic institutions. They emphasized the importance of restoring safe navigation through the Strait of Hormuz, avoiding arbitrary export restrictions and addressing widening global economic imbalances. The leaders also called for greater preparedness to tackle the emerging risks and opportunities arising from artificial intelligence and quantum technologies.

The leaders also adopted a declaration focused on creating a safer digital space for minors. India joined Brazil, Egypt, Kenya and South Korea in backing the call. The leaders called on digital platforms to adopt safety-by-design measures, stronger age-assurance mechanisms and privacy-preserving parental controls. The declaration highlighted concerns over addictive digital features, risks associated with conversational artificial intelligence tools, and the growing threat posed by deepfakes and non-consensual intimate imagery involving children. The G7 reaffirmed zero tolerance towards child sexual abuse material, online grooming and exploitation, and stressed the need to protect young people from violent extremism and criminal recruitment online.

In a separate declaration on critical minerals, the G7 leaders underlined the strategic importance of minerals such as lithium, nickel and rare earth elements for the energy transition and digital industries. They also expressed concern over excessive dependence on single suppliers and the use of economic coercion through arbitrary export restrictions. The leaders also announced the establishment of a new G7 Critical Minerals Resilience and Production Alliance to diversify supply chains, expand processing and recycling capacities, and strengthen transparency and stockpiling mechanisms.

**CB/ANKIT/FRANCE/MAIL/0435**

**SANJIO EP-I 17.06.2026**

**PM - INDIA UK- CETA**

Prime Minister Narendra Modi has said that the India-UK Comprehensive Economic and Trade Agreement, which will enter into force on 15th of July this year, will significantly boost the bilateral trade and investment between India and the United Kingdom. In a social media post, Mr Modi said that the Agreement will also unlock numerous opportunities for

Indian farmers, workers, MSMEs, startups and innovators and contribute meaningfully to the realisation of Viksit Bharat 2047.

**<><><> ANAND/VISHNU/2126**

**SANJIO** **EP-I**
**17/06/2026**

**PREZ- MP AND ODISHA VISIT**

President Droupadi Murmu will embark on a five-day visit to Madhya Pradesh and Odisha beginning tomorrow. The President's Secretariat said that on the first day of her visit, President Murmu will attend a programme on the empowerment of tribal society through spiritual awakening at Betul in Madhya Pradesh. On Friday, she will participate in the International Sickle Cell Day celebrations at Omkareshwar in Madhya Pradesh. Later the same day, the President will inaugurate a medical camp organised by AIIMS Bhubaneswar and dedicate a mega integrated rural piped water supply project for mining-affected villages under Kusumi block at Rairangpur in Odisha.

On Saturday, President Murmu, along with Prime Minister Narendra Modi, will visit various facilities at Pahadpur, including School and Skill Centre at Pahadpur and interact with beneficiaries and children. Later, they will grace a public programme at Rairangpur. On 21st of this month, the President will participate in the International Day of Yoga celebrations at Jabalpur in Madhya Pradesh. Later in the day, she will preside over the 36th Convocation Ceremony of Rani Durgavati University.

While on the final day of her visit, President Murmu will interact with members of the Sahariya tribe, cheetah trackers, tourist guides and the Kuno field team at Kuno National Park in Madhya Pradesh.

**<><>ROHAN/SAMARTH/VISHNU/2046**

**SANJIO** **EP-I**
**17.06.2026**
**NADDA - 12 YEARS**

Union Health Minister Jagat Prakash Nadda has said that under the leadership of Prime Minister Narendra Modi, India has placed national security and self-reliance at the core of its development journey over the past 12 years. In a social media post, Mr Nadda said the country's defence sector

has witnessed a remarkable transformation through enhanced military preparedness and a strong emphasis on indigenous manufacturing.

He noted that the defence budget has nearly tripled to around eight lakh crore rupees, while self-reliance in ammunition production has increased from 32 per cent to nearly 90 per cent. The Minister added that defence production has crossed 1.5 lakh crore rupees, reflecting the growing strength of the domestic defence industry. Mr Nadda also highlighted the expansion of strategic infrastructure, stating that more than 6 thousand 800 kilometres of roads have been constructed by the Border Roads Organisation to improve connectivity in border areas. He said defence exports have also reached record new heights by crossing 38 thousand crore rupees.

Referring to India's security policy, the Minister said the government's zero-tolerance approach towards terrorism has been demonstrated through decisive actions such as the Surgical Strikes and the Balakot Air Strike. He said these measures have sent a clear message that the nation's security and sovereignty are non-negotiable. Mr Nadda added that the modernization of the armed forces, strengthening of border infrastructure, and increased focus on cyber and maritime security have further enhanced India's defence capabilities. He said these efforts are contributing to the creation of a stronger, safer and more self-reliant India.

**<><>ANAND/SAUMYA/1927**

**SANJIO** **EP-I**
**17-06-2026**
**EVE IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued an orange colour warning for Heavy to Very Heavy Rainfall over parts of North East India and Sub Himalayan West Bengal for tomorrow. Heavy rainfall is also expected over Bihar, Kerala, Mahe, Tamil Nadu, Puducherry and Karaikal tomorrow. IMD said that conditions are favourable for further advance of southwest monsoon into some more parts of Telangana, Odisha, Jharkhand, Bihar, and some parts of Chhattisgarh during next 4 to 5 days.

The Met Department has forecast thunderstorms accompanied by lightning and gusty winds over Delhi, Haryana, Chandigarh, Punjab, Himachal Pradesh and Uttarakhand during the next two days. Similar weather conditions are expected over Jharkhand, Chhattisgarh, Madhya Pradesh, Andhra Pradesh, Odisha, and Andaman and Nicobar Islands

tomorrow.

While Heat Wave conditions are expected over East Uttar Pradesh, Maharashtra and Telangana, hot and humid weather conditions are expected over Gangetic West Bengal, Konkan, Goa and Odisha tomorrow. IMD said that a gradual rise in maximum temperatures over Central India by about two to three degrees Celsius is expected during the next three days.

For Delhi, IMD has predicted a partly cloudy sky tomorrow. According to the Weather Agency, the maximum temperature will be around 37 to 39 degrees Celsius in the national capital while the minimum temperature will hover around 25 to 27 degrees Celsius tomorrow.

**<><>SAMARTH/ROHAN/1941**

**SHUKLA MP-II**
**18.06.2026**
**WOMEN'S T20 WORLD CUP**

In the ICC Women's T20 World Cup, India defeated the Netherlands by 95 runs in a Group A match at Headingley in Leeds last night. Batting first, India posted a formidable 209 for 5 in their allotted 20 overs, powered by Smriti Mandhana's 74 and Shafali Verma's 55. In reply, the Netherlands were bowled out for 114 in 17.3 overs. For India, Shree Charani starred with a four-wicket haul, while Shafali Verma picked up three wickets and Nandani Sharma claimed two.

Smriti Mandhana was adjudged Player of the Match.

**CB/BAIG/NET/0506**

**SHUKLA MP-II**
**18.06.2026**
**CRICKET-INDIA-AFGHANISTAN**

In cricket, India beat Afghanistan by 170 runs in the second ODI of the three-match series in Lucknow to take an unassailable 2-0 lead. Put in to bat first, India posted a massive 402 runs in 49.5 overs before being bowled out, powered by Shubman Gill's 154 and Ishan Kishan's 125. For Afghanistan, Nangeyalia Kharoti picked up four wickets, while Rashid Khan claimed three. Earlier, Afghanistan won the toss and elected to field.

In reply, Afghanistan were bundled out for 232 in 44.3 overs. For India, Arshdeep Singh and Gurnoor Brar picked up three wickets each, while Prince

Yadav claimed two.

Shubman Gill was adjudged the player of the match.

The third and last match will be played in Chennai on Saturday.

In the series opener, played in Dharamsala on the 13th of this month, India defeated Afghanistan by seven wickets in a rain-affected contest.

**CB/BAIG/NET/0510**